# మరో లోకపు మానవులు

తెల్లవారు ఝామున నాలుగు గంటలు.

దిల్‌సుక్‌నగర్ టి. వి. టవర్ వెనక ఉన్న ఖాళీ స్థలంలో దబ్బుమని చప్పుడైంది. ఓ ఎగిరే పళ్ళెం (Flying Saucer) మేఘాల్లోంచి తిన్నగా వచ్చి అక్కడ దిగింది.

చెత్త లాండింగ్-విసుక్కున్నాడు కెప్టెన్ చిక్ చిక్.

"నా తప్పుకాదు. ఆటోమేటిక్ లాండింగ్ గేర్ జామ్ అయిపోయుంటుంది. భూమి మీదకి వస్తున్నాం అనగానే మనకి ఈ చెత్త అంతరిక్ష నౌకనిచ్చారు. ఇదేంటంటే ఆదిమ వాసుల దగ్గరకెళ్ళే వాళ్ళకి ఇది చాల్లే అన్నారు. వేరే గాలక్సీలలో గ్రహాల మీదకి వ్యాపార లావాదేవీల మీద వెళ్ళే వాళ్ళకి ఇంచక్కా కొత్త కొత్తవి ఇచ్చారు. తిట్టుకుంటూ నౌకని ఆపి, కాళ్ళు చాపి "అమ్మయ్య" అనుకున్నాడు పైలెట్ టిక్ టిక్.

ఆంద్రమిడా గాలక్సీలోని ప్లానెట్ ఆల్ఫా అనబడే గ్రహం నుంచి వచ్చిన వాళ్ళ మాటలు మనం వింటే, పక్షుల కిచకిచల్లా వుంటాయి. అది వాళ్ళ భాష.

కెప్టెన్ చిక్ చిక్ లేచాడు. మూడుకాళ్ళ మీద నిలబడి "ఉస్" అనుకున్నాడు. ముక్కాలి పీటమీద కుండని పెట్టినట్టుగా ఉన్నాడతను. అది వాళ్ళ ఆకారం. "పని ప్రారంభించే ముందు కొత్త తాగుదాం" టిక్ టిక్ ఓ చేత్తో డబ్బా తీసాడు. మరో చేత్తో కప్పు తీసుకున్నాడు. ఆ డబ్బాలో ఉన్న జూస్‌ని కప్పులో పోసాడు. మూడో చేత్తో ఓ పొడిని కలిపాడు. దాన్ని చిక్ చిక్‌కి ఇచ్చాడు. ఆ తర్వాత తనూ కలుపుకున్నాడు.

"మన వెధవల్ని లేపు. ఏదో వికలాంగులు కదా అని జాలిపడితే హాయిగా గుర్రుకొట్టి నిద్రపోతున్నారు. వాళ్ళ పని మొదలైంది" అన్నాడు చిక్ చిక్.

టిక్ టిక్ వాళ్ళని లేపు కొచ్చాడు, ఆవలిస్తూ వచ్చారు ఎడ్డెం తెడ్డెం.

"భూమ్మీద కొచ్చాం. ఇంక మీ పని మొదలైంది" అన్నాడు చిక్ చిక్. వాళ్ళు తల వూపారు. నౌక కిటికీలోంచి బయటకి చూసారు. అప్పుడే తెలతెలవారుతోంది.

"ఇక దిగండి"

వాళ్ళు రెండు కాళ్ళతో కుంటుతూ దిగారు. తలతిప్పి వెనక్కి చూసి "ఓ విజ్ఞప్తి" అన్నారు.

అలా తలతిప్పి వెనక్కి చూసినవాళ్ళని చూసి జాలిపడ్డాడు చిక్ చిక్.

"ప్రారబ్ధంకానీ వీళ్ళు కూడా అందరిలా మూడు కళ్ళతో పుట్టుంటే తలతిప్పనవసరం లేకుండా తల వెనకవున్న మూడో కన్నుతో చూసి వుండేవారు. దురదృష్టం" అనుకున్నాడు. వికలాంగులంటే అతనికి జాలి. కాని వాళ్ళు రెండు కాళ్ళు, రెండు చేతులు, రెండు కళ్ళు అనే అవకరంతో పుట్టడంవల్లే ఈ సాహస యాత్రకి సెలక్ట్ చెయ్యబడ్డారు. ఆపరేషన్లు ప్లాస్టిక్ సర్జరీలు అవసరం లేకుండా భూమి మీదే మనుషుల్లా కనిపిస్తున్నారువాళ్ళు.

"ఒక లేజర్‌గన్ తీసుకెడతాం. ఇక్కడ అడవి మనుషుల మధ్యకి ఖాళీచేతుల్తో వెళ్ళాలంటే భయంగా ఉంది" అన్నాడు ఎడ్డెం.

"వద్దు నువ్వుకొంపతీసి ఎవర్నైనా చంపేస్తే మనం సంజాయిషీ ఇచ్చుకోలేక చస్తాం. మన లోకంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ అడవి, వన్యమృగాల సంరక్షణఅధికారులు వేసే ప్రశ్నలకి సమాధానంచెప్పలేకచస్తాం. నీకంత కష్టంగా వుంటే మాకు టెలిపతీలో చెప్పు. లేదా మాస్‌హిప్నటైజ్ చేసి తప్పించుకో. కుదరకపోతే సైకోకినిసిస్‌తో వాళ్ళ డొక్క చించెయ్యి, అదీ కుదరకపోతే యాంటీగ్రావిటీ మాడ్యుల్ యాక్టివేట్ చేసి గాలిలో ఎగిరివచ్చేయి. బుల్లెట్ ప్రూఫ్ షాక్ ప్రూఫ్ కవచం నీకు ఎలాగూ ఉంది. భయం ఎందుకు"

"కానీ...." నీళ్ళు నమిలాడు ఎడ్డెం.

"సరేపోని లేజర్‌గన్ వద్దుకాని మన మ్యూజియంలోంచి పట్టుకొచ్చానుమామూలు గన్, దీన్ని తీసుకెళ్ళు" ఓచిన్న పిస్టల్ ఇచ్చాడు చిక్ చిక్.

అంతరీక్ష నౌకలోంచి తీసిన ప్లాస్టిక్ కవర్ని గాలితో నింపారు అది ఫియట్ కారులా తయారైంది. ఆటెయన్‌ఫోర్స్‌డ్ ప్లాస్టిక్ స్టీల్‌కన్నా గట్టిగా ఉంటుంది.

దాంట్లో చిక్కారు ఆ మరో లోకపు మానవులు.

తమ సహచరులకు టాటాచెప్పి బయల్దేరారు.

కారు స్టార్టయ్యింది. గుంతల్లో ఎగిరిపడుతూ నడుస్తోంది, "బాప్‌రే" అన్నాడు ఎడ్డెం. అతను కారు నడుపుతున్నాడు. "పర్వాలేదు రోడ్డుమీద కెడితే ఈ గుంతలుండవు శుభ్రంగా వుంటుంది." అన్నాడు పక్కన కూర్చున్న తెడ్డెం.

ఓ నిమిషం డ్రైవ్ చెయ్యగానే రోడ్డు ఎక్కారు. "అమ్మయ్య" అనుకున్నారు. కారు శరవేగంతో బయల్దేరింది. రాత్రి వర్షం కురిసిందేమో రోడ్లు తడిగావున్నాయి. నీళ్ళు నిలిచిఉన్నాయి.

## వి. మోహన్ కుమార్

"ఆహా వీళ్ళు రోడ్డువిశాలంచేస్తున్నారే" ఆశ్చర్యపోయాడు ఎడ్డెం. రోడ్డు పక్కన రాళ్ళు, విశాలం చెయ్యడానికి జరుగుతున్న ఏర్పాట్లు చూసాడు.

ఇంతలో కారు ఎగిరెగిరి పడసాగింది.

"ఇదేంటి" అరిచాడు తెడ్డెం. తని వడుం వణ్కేసింది.

"కొత్త మేర గుంతలున్నట్టున్నాయి" అలాంటి రోడ్డుమీద డ్రైవింగ్ అలవాటు లేని ఎడ్డెం కంగారు పడుతున్నాడు.

ఓహో, రోడ్డుమీద వీళ్ళు ప్రవాహంలా పారుతున్నాయి. దాంట్లోంచే పైకిళ్ళు ...ర్లు ...వస్తున్నాయి. ఎడ్డెం కూడా ధైర్యం చేసి కారు ముందుకి పోనిచ్చాడు. కీఁ మని శబ్దంచేసి ఓ గోతిలో ఇరుక్కుని కారు ఆగిపోయింది. అదురుపాటుకి ఇద్దరూ ముందుకు తూలారు.

"హైగార్" అన్నాడు ఎడ్డెం. ఇంజన్ రైజ్ చేసాడు. ఎంతచేసినా గోతి తప్ప కారు కదలంలేదు. ఇంజన్ ఆపి ఇద్దరూ కిందకి దిగారు. మోకాలులోతు నీళ్ళు.

"నేను చెప్పలే-ఈ అడవిలోకి రావడం మన ఖర్మ. వీళ్ళందరూ హాయిగా వుండి, వికలాంగులంకదా అని మనని సీంట్లోకి తోసారు" ఎడ్డెం విసుక్కున్నాడు.

"ఎలా"

"ఇక్కడ నడిస్తే మనంకూడా ఏగోతిలో పడిపోతాం, ఇంజన్ బాగా రైజ్ చెయ్యి. కారు బైటకి రాకపోతే యాంటీగ్రావిటీ మాడ్యూల్ యాక్టివేట్ చేసి ఎగురుదాం" అన్నాడు ఎడ్డెం. ఇద్దరూ కారెక్కారు. ఎడ్డెం ఇంజన్ రైజ్ చేసాడు.

ఇంతలో ఎదురుగా ఓ పెద్దలారీ తాగినట్టుగా వస్తోంది. అది సూటిగా తమవేపే రావడంతో కెవ్వుమన్నారు ఇద్దరూ. "స్టాప్ స్టాప్" ఎడ్డెం గట్టిగా అరిచాడు. అయినా ఆ లారీ వచ్చి ధనేల్మని గుద్దింది. ఇద్దరికీ కళ్ళు బైర్లు కమ్మాయి. కళ్ళు తెరిచేసరికి కారు పప్పుపప్పు అయిపోయింది. ఆ లారీ డ్రైవర్ లారీ ఆపకుండాదూసుకుపోయాడు. ఆ కారు శిథిలాలలో చిక్కుకుపోయాడు ఎడ్డెం తెడ్డెం. ఎలా బయటపడాలో తెలియడంలేదు.

ఇంతలో ఆ చీకట్లో గుప్పుగుప్పుమని పొగరావడం కనిపించింది. "అదిగో అది షిప్ అనుకుంటా, మనని బయటకులాగుతుందేమో, డ్రైవర్ని అడుగుదాం".

ఆ వాహనం దగ్గరకొచ్చింది. అది రిక్షా. మూడుచక్రాలు కనిపించగానే ఆమూడుకాళ్ళ జాతివాళ్ళకి ప్రాణం లేచొచ్చింది. చీకట్లో లైటులేకుండానే శరవేగంతో వస్తోంది అది ఆపొగ ఇంజన్లోంచికాదు. ఆతొక్కే- అతని నోట్లోంచి. "ఇక్కడ మనుషుల్లో ఇంజన్ ఉంటుంది. సైలెన్సర్ గొట్టంలోంచి వచ్చినట్టుగా పొగవస్తుంది. మన లోకంలో ఇంజన్లుపోయి చాలా రోజులైంది. అందువల్ల మన మనుషులుకూడా ఇంజన్ లేకుండా బతుకుతున్నారు" ఆంత్రొపాలజిస్ట్ తెడ్డెం చెపుతున్నాడు. ఎడ్డెం బుద్ధిగా విన్నాడు.

"బాబూ ఇలారా" ఇద్దరూ ముక్తకం




తంతో గట్టిగా అరిచారు.

రిక్షా ఆగింది.

ఓ మండే వస్తువుని అతను నోటిదగ్గర పెట్టుకుని పీల్చి పొగను వాళ్ళమీదకి వదిలాడు.

కంపు భరించలేకపోయారు.

"ఏందయ్యో" అరిచాడతను. చిత్రం, ఆ పొగ వచ్చేది సైలెన్సర్‌లోంచి కాదు లౌడ్‌స్పీకర్‌లోంచి.

"కారు పప్పుపప్పయిపోయింది, మేం ఇరుక్కుపోయాం."

"ఓరి నీఅవ్వ ఇంకా బతికున్నావా" ఆశ్చర్యపోయాడుఅతను. ఆటోమేటిక్ షాక్ ప్రూఫ్ రక్షకకవచం పనిచేసి వాళ్ళని ఆదుకుందని అతనికేం తెలుసు. అది తెలియని వాళ్ళెవరేనా ఆ దృశ్యాన్ని చూస్తే ఆశ్చర్య పోతారు. స్టీల్‌కన్నా రెట్టింపు బలమైన ప్లాస్టిక్ బాడీయే తుక్కయిపోయింది. ఉద్దేశించిన దానికన్నా రెట్టింపు లోడ్ మోస్తున్న లారీ వేగంగావచ్చి గుద్దితే మరేమవుతుంది?

రిక్షా అతను అతికష్టంమీద వాళ్ళని బయటికి లాగాడు.

"ఇది చెత్త రోడ్డు- మిగిలిన రోడ్లుకూడా ఇలాగే ఉన్నాయా" అడిగాడు ఎడ్డెం.

అతను బిగ్గరగా నవ్వాడు.

"రోడ్లు గుంతలు పూడ్చలేదు. రోడ్లు వెడల్పు చేస్తున్నారు. పోటుగాళ్ళు" విసుక్కున్నాడు తెడ్డెం.

"ఏడ్నుంచొచ్చిన్రు. ఊరోళ్ళలెక్కున్నరే. దమాగ్ గిట్ల ఖరాబైందా. ఈ రోడ్డు చెత్తగున్నాది. మిగిలిన రోడ్లు చూసిన మొగమేనా యిది. దాంట్లో కారు ఇరికిందంటే తొయ్యనీకికాదు. క్రేన్ కావాల" అతను వాళ్ళని పిచ్చాళ్ళని చూసినట్టు చూసాడు.

అతని భాష వాళ్ళకి అర్థమయ్యీ-అర్థం కానట్టుగా ఉంది.

ట్రైనింగ్ పీరియడ్‌లో తను నేర్చుకున్న తెలుగుకి దీనికి ఎక్కడా సంబంధం లేదు. భూమ్మీంచి వచ్చే రేడియో, టి.వి. ప్రోగ్రాముల్ని సాటిలైట్ ద్వారా పట్టుకుని, వాటిద్వారా తమకి ట్రైనింగ్ ఇచ్చారు. కాని వాటిల్లో తెలుగుకి దీనికి పొంతనేలేదు.

"నువ్వు ఏమీ అనుకోకపోతే ఓ చిన్న విషయం అడుగుతాను. మీ రేడియో ప్రోగ్రాముల్లో వచ్చే తెలుగులాంటి తెలుగు మాట్లాడేవాళ్ళు ఎక్కడున్నారో చెప్తావా. మేం కొంచెం మాట్లాడాలి."

"తు. నన్నాసి మొకాల్లారా. రేడియోలో వచ్చే తెలుగు మాట్లాడేటోడు కావాల్నా. రేడియో టేషన్‌కిపో. ఆడుంటరు. ఈడకెందుకొచ్చినవు" అతను ఈసడించి రిక్షా ఎక్కి వెళ్ళిపోయాడు.

"మనం వెంటనే, మనకి అర్థమయ్యే తెలుగుమాట్లాడేవాణ్ణి పట్టుకోవాలి" అన్నాడు తెడ్డెం.

పక్కన కొన్ని ఇళ్ళు కనిపించాయి.

"ఆ ఇంటిలో ఎవర్నైనా అడుగుదాం

With best compliments from :

**Satyam Process**

PRISM OF PEERLESS QUALITY

COLOUR BLOCK MAKERS AND
COMMERCIAL ARTISTS

6-1-108/6, Lakdikapul
Hyderabad-500 004
Phone : 3 970

With best compliments from :

**Udaya Enterprises**

PROFILE FOR PERFECTION

COLOUR CARTONS, BOX MAKERS
&
QUALITY PRINTERS

11-4-668 669, Hanuman Temple, Red Hills,
HYDERABAD-500 004
Phone : 220522

అన్నాడు ఎడ్డెం.

"చూడు- అవి గుళ్ళు. ఇళ్ళు తెలియదు. పొరపాటున గుడిలో ప్రవేశించావో వాళ్ళకి కోపం వస్తుంది. పొడిచేస్తారు" వారించాడు తెడ్డెం.

"కత్తితో పొడుస్తారా. ఎందుకు?" భయంగా అడిగాడు ఎడ్డెం.

"ఇక్కడ మతపిచ్చి ఎక్కువ. పండగలొస్తే పొడిచేసుకుంటారు. అన్ని మతాలు ఒకటేరా వాయనా కలహం అనవసరం అని చెప్పినా వినిపించుకోరు. అంతా అనాగరికం."

ఎడ్డెం నెమ్మదిగా గేటు దగ్గరకెళ్ళి లోపలికి చూశాడు. అక్కడ పూజలు గట్రా జరుగుతున్న దాఖలాలేదు. ఓ పన్నెండేళ్ళ కుర్రాడు చదువుకుంటున్నాడు.

"సౌరకుటుంబంలో గ్రహాలుతొమ్మిది. బుధ, గురు, శుక్ర, అంగారక.... ...." గట్టిగా చదువుతున్నాడు.

"తెడ్డెం ఇలారా" ఆనందంగా అరిచాడు ఎడ్డెం.

తెడ్డెం అక్కడకొచ్చాడు.

"చూడు ఇక్కడ జనాల్లోకూడా కాస్త తెలివైన వాడొకడున్నాడు, సైన్సు చదువుతున్నాడు, సైన్సు.... విను"

ఆ కుర్రాడు చదివేది వింటే అతనికి ఆనందం వేసింది.

"వీడికి సౌరకుటుంబంలో గ్రహాలపేర్లు తెలుసు, మనం ఎక్కణ్ణించి వచ్చేమో చెపితే అర్థం చేసుకుంటాడు. మనకి సాయం చేస్తాడు" తెడ్డెం ఎగిరి గంతేసాడు.

"బాబూ....బాబూ....ఇలారా" పిల్చారు.

ఆకుర్రాడు తలెత్తి చూసి గేటు దగ్గరకొచ్చి "ఎవరు మీరు" అని అడిగాడు.

"మేము మరో లోకపు మానవులం, ఇంగ్లీషులో ఎక్స్‌ట్రా టెరెస్ట్రియల్స్ (Extra Terrestrials) క్లుప్తంగా ఇ.టి. (E.T.) అంటారు. నాపేరుఎడ్డెం (Eddem) వీడు తెడ్డెం (Teddam). ఇద్దరం కలిస్తే ET అవుతాం. ఎలాఉంది" అన్నాడు ఎడ్డెం

"భలేభలే-మీరు చంద్రమండలం మీద ఉంటారా" అడిగాడు వాడు.

"లేదు, మాగ్రహం సౌరకుటుంబంలో లేదు, ఆండ్రామిడా గలాక్సీలో ఉంది."

"మీ గ్రహం ఎలాఉంటుంది"

"చాలా బాగుంటుంది, నీపేరేమిటి"

"కిట్టు"

"భలే పేరు"

"మీ గ్రహం హైదరాబాద్ లాఉంటుందా"

"ఇక్కడలాగే చెట్లు చేమా ఉంటాయి. అయితే నాగరికత ఇక్కడకన్నా చాలా ఎక్కువ."

"మీరు ఇక్కడికి ఎందుకొచ్చారు."

"చెపుతాం మాకు చిన్నసాయం చేస్తావా"

"ఓయస్"

"నిన్ను చూస్తే మాకు సంతోషంగా ఉంది. రేడియో ప్రోగ్రాంలో వచ్చే తెలు


With Best Compliments From :

Tel : "SNAP"

Phone : 74455

**Sree National Art Pictures (Sec'bad)**

8154, A & B, RASHTRAPATHI ROAD, SECUNDERABAD-500 003.

Post Box No. 1593

గులా మాట్లాడుతున్నావు"

"మీరు మా రేడియో ప్రోగ్రాంలు వింటారా."

"అందరూ వినరు. మేం ఇక్కడికి వస్తున్నాం కాబట్టి ప్రోగ్రాంలువిని మీ నాగరికత గురించి నేర్చుకున్నాం."

"మా టి.వి. ప్రోగ్రాంలు చూసారా"

"మొట్టమొదట టి. వి. ప్రోగ్రాంలే చూశాం. అవి చూసి హైదరాబాద్‌లో హిందీ,ఇంగ్లీషులే మాట్లాడుతారనుకున్నాం. కాని ఆ తర్వాత తెలిసింది. ఇక్కడ మాట్లాడేది తెలుగు అని. ఆ తర్వాత రేడియో ప్రోగ్రాంలు పట్టుకుని తెలుగు నేర్చుకున్నాం."

"ఆశ్చర్యం లేదు. ఈమధ్య తెలుగు దేశం అనే పార్టీ కాంగ్రెస్‌పార్టీని బద్దలుకొట్టి అధికారంలోకి వచ్చేవరకు తెలుగు అనే పదం ఒకటి ఉందని మా దేశంలోనే చాలామందికి తెలిసేది కాదు. మీరు ఎప్పుడు టి.వి. చూసేవారు?"

"రాత్రి తొమ్మిది దాటాక."

"ఓహో. విజాతీయ ప్రోగ్రాంలు చూసే వారన్న మాట."

"అంటే?"

"కొన్ని ప్రోగ్రాములు కాసేపు హిందీలోను, కాసేపు ఇంగ్లీషులోను ప్రసారం చేస్తారు. ఇంగ్లీషు, హిందీ మాతృభాష కానివాళ్ళు మా దేశంలో కోట్లాలుగా ఉన్నారు. అయినా ప్రోగ్రాంలు మాత్రం ఈ రెండు భాషల్లోనే వుంటాయి. అర్థమయినా అర్థం కాకపోయినా వినాల్సిందే."

"అదేం. వాటిని అన్నిభాషల్లోకి అనువదించి, ఎవరి భాషలో వాళ్ళకి వినిపించవచ్చుగా. అలా అయితే అందరికీ అర్థమవుతాయి. ఇంకో ప్రాంతంవాళ్ళ సంస్కృతిని ఇంకా బాగా అర్థం చేసుకుంటారు. ఇలా అర్థంకాని వాటిని చూపిస్తే యేం లాభం?"

"వాళ్ళకి అసలు వీటిని హిందీలోనే చూపించాలని కోరిక. కాని అలా చేస్తే అరవ్వాళ్ళు తన్ని తగిలేస్తారు. అందువల్ల కాసేపు ఇంగ్లీషులో కూడా సుత్తికొడతారు. ఇక్కడ క్రికెట్, హాకీ కామెంట్రీ కూడా అంతే. సగం ఇంగ్లీషు, సగం హిందీ. ఇంగ్లీషు రానివాళ్ళకి ఇంగ్లీషులో, హిందీ రానివాళ్ళకి హిందీలో కంపల్సరీ సుత్తి. రెండూ వేరు వేరుగా ప్రసారంచేసి ఎవరికి కావలసింది వాళ్ళువినేలా ఏర్పాటుచేయరు. మీ లోకంలో కూడా అంతేనా?"

"మా లోకంలో భాష ముఖ్యం కాదు. అందరికీ అర్థమైందాలేదా అన్నదిముఖ్యం. కార్యక్రమాలు ఎవరి భాషల్లో వాళ్ళకి ప్రసారం చేస్తారు. ఎక్కువ తెలుగు ప్రోగ్రాంలు కావాలని మీరు ఆందోళన చెయ్యకూడదూ"

"మీరు ఎప్పుడేనా తెలుగు ప్రోగ్రాంలు చూసారా?"

"లేదు."

"చూస్తే ఆ మాట అనరు."


దీపావళి శుభాకాంక్షలతో

హోటల్ ఇందు డీలక్స్

ఎ/సి శాఖాహార, మాంసాహార భోజనశాల

రిజర్వు బ్యాంక్ ప్రక్కన, సెక్రటేరియట్ రోడ్, హైదరాబాద్-500 004.

స్వాగతం! సుస్వాగతం!

అశేష ఆంధ్ర ప్రజానీకానికి
మా హార్దిక సుస్వాగతం!

స్వల్ప కాలంలోనే మమ్మలనెంతో ఆదరాభిమానాలతో సందర్శిస్తున్న మా అసంఖ్యాక అభిమానులకు నమస్సుమాంజలులు.
అసలైన ఆంధ్రా వంటకాలకు నిలయం. మాంసాహారమైనా, శాఖాహారమైనా మీ తృప్తే మా ధ్యేయం.
తృప్తి నిచ్చే శాఖాహారం.
సంతృప్తి కలిగించే మాంసాహారం.
మీ అభిరుచులకు సంపూర్ణమైన సత్కారం.
తృప్తినిచ్చే రుచులతో మీ అభిరుచులకు సత్కారం.
విచ్చేయండి .... మధురానుభూతిని పొందండి.

శుభకీర్తి * వివాహాలకు, సభలు, సమావేశములకు డిన్నరు పార్టీల ఏర్పాటు మా ప్రత్యేకత.

హోటల్ ఇందు * హైదరాబాది సంప్రదాయం వన్నెలతో వడ్డించే అసలైన ఆంధ్రా భోజనం.

ఇంతలో "ఎవరూ" అని అరుస్తూ ఒకావిడ బయట కొచ్చింది.

"తెల్లారిందా కబుర్లకి- లోపలికొచ్చి చదువుకో" అంటూ ముందుకివచ్చి ఆగి పోయింది. "వీళ్ళెవరు" అంది ఆ ఇద్దర్నీ చూస్తూ.

"వీళ్ళు ఇ.టి.లు, వేరే గ్రహంనుంచి వచ్చారు."

"ఏమిటీ నీకేమన్నా పిచ్చా. వీళ్ళు వేరే గ్రహం నుంచి వచ్చారా. వీళ్ళ మొహం చూస్తే తెలియటంలేదూ. దొంగవెధవలు నువ్వు లోపలికిరా" అరిచి లోపలికి వెళ్ళి పోయిందావిడ.

"కిట్టూ" ఓచిన్న సాయం చెయ్యాలి. అడిగాడు ఎడ్డెం.

"ఏమిటి"

"మీ ముఖ్యమంత్రిని కలవాలి. మా ప్రభుత్వం సందేశం వినిపించాలి. మీకు సాయంచేసి నాగరికత నేర్పించడానికి మా ప్రభుత్వంసదుంకట్టుకుంది.ముఖ్యమంత్రిని చూపిస్తావా" తెడ్డెం అడిగాడు.

"ఇదిగో ఈయనే"ఓ సినిమావారపత్రిక చూపించాడు.

"ఇదేమిటి, ఇలా వుంటారా" ఆశ్చర్య పోయాడు తెడ్డెం.

"ఈయనే మాముఖ్యమంత్రి-ఇది పౌరాణిక సినిమాల్లో బొమ్మ. ఆయన అచ్చం ఈయనలాగే ఉంటాడు" తెడ్డేంని చూపించాడు.

తెడ్డెం గర్వంగా నవ్వాడు.


"మరి చూపిస్తావా"

"ఓయస్. మీరు ఈసందుచివర ఆల్ఫా హోటల్ దగ్గర ఉండండి నేను ఎనిమిది గంటలకి వస్తాను. ఈ రోజు స్కూలుకి డుమ్మా"అన్నాడు కిట్టూ.

వాళ్ళు వెళ్ళిపోయారు.

ఎనిమిదయింది, తొమ్మిదయింది, పదియింది కిట్టూ జాడలేదు.

"ఛీ-చిన్నవెధవకూడా మనతో పరాచికం ఆడుతున్నాడు" అనుకున్నారు.



కిట్టూ రాకపోవడానికి కారణం వాళ్ళకి తెలియదు, తెలిస్తే తిట్టుకునేవాళ్ళుకాదు. ఆశ్చర్యపోయేవారు, ఓసారి మంత్రివర్గ విస్తరణలో మంత్రయి, ఆమర్నాడుఅసెంబ్లీ రద్దవడంతో పదవిని పోగొట్టుకున్న ఏక్‌దిన్ కా సుల్తాన్ ఒకాయన చచ్చిపోవడంతో శలవు ప్రకటించారు. కిట్టూ వాళ్ళమ్మ వాణ్ణి ఇంట్లో నొక్కింది.

"ఇక వీడు రాడు" అనుకుని బస్‌స్టాండ్‌కి వెళ్ళారు. అక్కడ జనం విపరీతంగా ఉన్నారు.

"బాబూ ముఖ్యమంత్రిగారిని కలవాలి ఎలా" ఎడ్డెం ఓ పెద్దమనిషిని అడిగాడు.

అతను సమాధానం చెప్పడానికి నోరు తెరిచాడు, ఇంతలో కుడుములు దండిగా తిన్న వినాయకుడిలా తూలుతూ వచ్చింది ఓ బస్సు. దాంట్లో జనం వేళ్ళాడుతున్నారు.

ఆయన కంగారు పడి "నేను వెళ్ళాలి" అన్నాడు.

"దయచేసి చెప్పి వెళ్ళండి" అడ్డం పడ్డాడు తెడ్డెం.

ఒక్క-సారి జనం చుట్టుముట్టారు తోసుకుని బస్సెక్కుతున్నారు. వాళ్ళకి ఊపి రాడలేదు. ఆ గుంపులోంచి బయట పడ్డానికి విశ్వప్రయత్నం చేసారు. కాని సాధ్యం కాలేదు. ఆ తోపిడిలో ఆ జనంతో పాటు వెళ్ళి బస్సులో పడ్డారు ఆ ఇద్దరూ.

కండక్టర్ బెల్లు కొట్టాడు. బస్సు కదిలింది. లబోదిబో అన్న వాళ్ళిద్దరి గొడవ ఎవరికీ వినిపించడం లేదు. నాట్యం చేస్తున్న వినాయకుడి కడుపులో ఉండ్రాళ్ళలా బస్సు కుదుపుకి ఎగిరెగిరి పడుతున్నారు.

ఇంతలో కండక్టరొచ్చాడు. కాకీ బట్టలు చూడగానే వాళ్ళకి భయం వేసింది.

"టికట్" అడిగాడు కండక్టర్. ఎడ్డెం దగ్గర డబ్బుల్లేవు ఏం చెయ్యాలో తోచక కండక్టర్ని హిప్నటైజ్ చేసాడు.

"ఎక్కడికి"

"ముఖ్యమంత్రిని కలవాలి దగ్గర్లో దింపండి."

"ఈ బస్ సెక్రటేరియట్ దగ్గర ఆగుతుంది. అక్కడ దిగండి" కండక్టర్ టికట్ ఇచ్చి వెళ్ళిపోయాడు.

సెక్రటేరియట్‌కి వంద గజాల ముందే ఆగిపోయింది బస్.

"ఊరేగింపు ఉంది. ముందుకివెళ్ళదు. దిగిపోండి" అన్నాడు కండక్టర్.

అందరూ దిగి పోయారు. అక్కడ విపరీతమైన జన సందోహం. నినాదాలు చేస్తున్నారు. ఎంతో మంది పోలీసులు లాఠీలు వూపుకుంటూ తిరుగుతున్నారు.దాన్ని చూడగానే వాళ్ళకి భయం వేసింది,మాట్లాడకుండా గబగబ ఆ జనసందోహాన్ని దాటి కుడివైపుకి తిరిగి ఎం.ఎల్.ఏ. హాస్టల్ వైపుకి వెళ్ళారు.

అక్కడో పెద్ద మనిషి తగిలాడు. ఆయన్ని ఆపి "ముఖ్యమంత్రిగారిని కలవడం ఎలా" అని అడిగారు.

"అంత తేలిక్కాదు. కాస్త ముందుకెడితే ఎం. ఎల్. ఏ. హాస్టల్ వస్తుంది. మీ నియోజక వర్గం ఎం.ఎల్.ఏ.ని పట్టుకోండి. దర్శనం చేయిస్తాడు." అన్నాడతను.

వాళ్ళు హాస్టల్లో ప్రవేశించారు.

ఏ ఎం.ఎల్.ఏ.ని పట్టుకోవాలి? ఆలో

చిస్తున్నారు.

ఇంతలో ఓ గుంపు అక్కడకొచ్చింది "వీడు కూడా దొంగనాయాలు. అన్న హేళన చేస్తున్నాడు. తన్నండి" తెడ్డం చూపించి అరిచాడు ఒకడు. ఓ గుం వాళ్ళవైపు పరుగెత్తుకొస్తోంది. ఆగుంపుల వాళ్ళు అకస్మాత్తుగా తెడ్డంని చుట్టుము తన్నడం మొదలెట్టారు.

"బాబోయ్" అరిచాడు తెడ్డం.

"అన్నని అవహేళన చేస్తావా?"

"అన్నా. అన్నెవరు?" అడిగాడుతెడ్డం

"అన్నంటే తెలియదూ. ఓహో నువ్వ అమ్మ పక్షం వాడివా. తన్నండి" నాలుగ దెబ్బలు దబదబ మీదపడ్డాయి. కేరుమన్నాడ తెడ్డం. వాళ్ళెందుకు తంతున్నారో తెలియ టంలేదు. కొంపతీసి తమని గ్రహాంతర వాసులుగా గుర్తుపట్టారా. "అన్న-అమ్మ" అంటూ తంతున్నారు.

"బాబూ వాణ్ణిలా ఎందుకు తంతున్నారు" అడిగాడు ఎడ్డెం.

"నువ్వారుకో" అరిచాదొకడు.

"చెప్పు. నువ్వు ప న్యా సి వా, రాజ యోగివా" తెడ్డెంని గద్దించాడు.

"కాదు. రాజభోగి" చెప్పాడు ఎడ్డెం.

"ఏం జరుగుతోంది" ఇద్దరు పోలీసులు కర్రలూపుకుంటూ వచ్చారు. ఎడ్డెం తెడ్డెం పరుగున వెళ్ళి వాళ్ళ మీద పడ్డారు.

"మేం మరో లోకపు మానవులం-వీళ్ల మమ్మల్ని కొడుతున్నారు"

"ఏమయ్యా ఎందుక్కొడుతున్నారు."

"వీడి డ్రస్ చూడండి. ఈ డ్రస్ వేసు కున్న ఎం.ఎల్.ఏ.నే మేం వదలలేదు"

"ఐపి, నువ్వు ప్రజల్ని రెచ్చగొట్టే బట్టలు వేసుకుని, ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేసి నేరం చేసావు. నిన్ను......... సెక్షన్ కింద" అది ఏ సెక్షనో అతనికి గుర్తు రావటం లేదు. తల గోక్కున్నాడు పోలీసు. "పోతే పోనీ ఏదో ఓ సెక్షను అది మా వాళ్ళు తర్వాత చూసుకుంటారు. నిన్ను అరెస్టు చేస్తున్నాం"

"అరెస్ట్" ఎడ్డెం తెడ్డెం వణికిపోయారు. "సార్ ఇదేం న్యాయం సార్. కొట్టిన వాళ్ళని వదిలేసి దెబ్బలు తిన్న వాళ్ళని అరెస్టు చేస్తున్నారు."


"షటప్. నడు." పోలీసు ఒక్కతోపు తోసాడు. ఆ తోపుకి తెడ్డెం జేబులో ఉన్న పిస్టల్ కిందపడింది. అది చూశాడుపోలీస్.

"ఓహో నువ్వు మనుషుల్ని చంపడానికి కుట్రపన్నావన్నమాట. నిన్ను మర్డర్ కేసులో ఇరికించి...." పోలీసు లాఠీతో ఒక్కటి చ్చాడు. తెడ్డెం కళ్ళు తిరిగాయి.

జీపులో ఎక్కారు. జీపు కదిలింది.

"సార్ క్షమించండి. మేం ఈ లోకపు మనుషులం కాదు. ఇంకెప్పుడూ ఇక్కడికి రాం."

"మీరు ఏ లోకం నుంచి వచ్చారు?" జీపు పోలీసుస్టేషన్ ముందు ఆగింది.

"ఆంద్ర మిడా గాలక్సీలో ప్లానెట్ ఆల్ఫా అనే గ్రహం నుంచి వచ్చాం" జీపు లోంచి దిగారు.

వాళ్ళని మళ్ళీ ఓ తోపు తోసాడు- వాళ్ళ వెళ్ళి లాకప్ రూంలో పడ్డారు. బయట నుంచి తాళం వేసాడు పోలీసు.

వాళ్ళు భోరుమన్నారు.

"అక్కణ్ణించి ఇక్కడికి ఎలావచ్చారు" అడిగాడు పోలీసు.

"ఎగిరే పళ్ళెంలో."

"అంత శక్తివంతులేం. చేతనయితే ఇప్పుడు ఎగరండి" పోలీసు క్రూరంగా నవ్వాడు. "అది సరే. మామూలేమన్నా వుందా" అడిగాడు.

"మీ దేశపు డబ్బులు మా దగ్గర లేవు" దణ్ణం పెట్టి చెప్పారు ఇద్దరూ.

"అయితే ఏడవండి." అతను ఈల వేస్తూ వెళ్ళిపోయాడు.


"వీళ్ళకి నాగరిక పద్ధతులు లాభంలేదు" అన్నాడు తేరుకున్న తెడ్డెం.

అతను సైకోకినిసిస్‌తో ఆ రూంలోని కిటికీ చువ్వల్ని వంచాడు - ఎడ్డెం యాంటీ గ్రావిటీ మాడ్యూల్ సిద్ధం చేసాడు.

"ఈ దేశంలో ఇంకా నాగరికతరాలేదు. ఐదు వేల సంవత్సరాల తర్వాత వచ్చి పరిశోధిద్దాం."

"అప్పటికేనా వస్తుందంటావా?"

వాళ్ళు దాన్ని యాక్టివేట్ చేసి కిటికీ లోంచి ఎగిరి వెళ్ళిపోయారు. ❋





# దీపావళి ముహూర్తం

ఎన్నడైనా సరే
ఎప్పుడైనా సరే
ఎవరికైనా సరే
కన్నుల ప్రమిదలలో
ఆనంద బాష్పాలు
జ్యోతుల్లా
మెరిస్తేనే దీపావళి!

— కందాళై రాఘవాచార్య

స్థాపితం : 1969 ఫోన్ : 366424




లాడ్జింగులు, హోటళ్ళు, ఆసుపత్రులకు
అవసరమైన సెంట్రల్ హీటింగ్
హాట్ వాటర్ బాయిలర్

ఉత్పత్తిదారులు :
శ్రీ జయలక్ష్మి
ఎంటర్‌ప్రయిసెస్
10 ఆర్.వి. లేఅవుట్
శేషాద్రిపురం,
బెంగళూరు - 560 020.

[వివిధ లాడ్జింగులు, హోటళ్ళు, ఆసుపత్రులలో వేలాది బాయిలర్లు వాడుకలో ఉన్నాయి]